మీర్‌పేటలో అదృశ్యమైన నాగరాజు.. విశాఖపట్నంలో ప్రత్యక్షం

బడంగ్‌పేట, అక్టోబర్ 29: మీర్‌పేటలో అదృశ్యమైన ఓ వ్యక్తి విశాఖపట్నంలో ప్రత్యక్షమయ్యాడు. అదృశ్యమైన వ్యక్తి కిడ్నాప్‌నకు గురైనట్టు భావించారు. తాజా కొత్త ఉదంతం వెలుగులోకి ఇచ్చింది. బాధితుడిని విచారిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం.. జిల్లెలగూడ కమలానగర్‌కు చెందిన నాగరాజు సోమవారం అదృశ్యమైనట్టు తండ్రి వేణుగోపాల్ మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నాగరాజు ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు చేశారు. నాగరాజు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉంది. దీంతో ఆందోళన చెందిన అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం నాగరాజును కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు కొట్టి తీసికెళ్లినట్లు వేణుగోపాల్‌కు సమాచారం వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పడంతో.. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. మంగళవారం మీర్‌పేట పోలీసులు నాగరాజు ఆచూకీని కనుగొన్నారు. విశాఖపట్నంలో ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా నాగరాజును కొట్టిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాగరాజు అదృశ్యం వెనుక కొత్త ట్విస్టు మొదలైంది. సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఓ అమ్మాయికి అసభ్యకర వీడియోలు పంపడంతో.. ఆ అమ్మాయి బంధువులు నాగరాజును చితకబాధడంతో ఇంట్లో సూసైడ్ నోట్ రాసి పెట్టి.. పారిపోయినట్టు వైరల్ అవుతోంది. అసలు విషయాలు నాగరాజును విచారించిన తర్వాత వెలుగులోకి వస్తాయని ఇన్‌స్పెక్టర్ చెబుతున్నారు.

PUBLIC NOTICE

This is to inform all the general public and to whomsoever concern that my client, Sri Thota Ravindra Babu, S/o. Late T. Ranganadham, R/o. Plot No. 932, BN Reddy Nagar, Vanasthalipuram, Sahebnagar Kalan Village, RR District, Telangana State. Who is the Physical Possessor of Plot No. 932, admeasuring an area of 171 Sq.yards in Sy.No. 201/1/2, situated at Sahebnagar Kalan Revenue Village, Hayathnagar Revenue Mandal, RR District vide Registered Linked Document Number 10373/1987 of executed on 13-08-1987, Registered on in the Office of the Sub-Registrar Hyderabad East. Had Lost his Document while house shifting.

Thereby my client requesting the general public that if anyone found my client Original Document the same may be handed over to the below mentioned address or inform through Phone, the remuneration will be paid for handing over the Linked Document No. 10373 of 1987 Sub-Registrar Hyderabad East.

Sd/- BV MADHAVA REDDY, Advocate
H.No. 5-4-1452, Sarada Nagar,
Vanasthalipuram, Hyd-70,
Cell: 9885655044.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది, ఏమనగా, నా క్లయింట్ M/s వెయిన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజర్ శ్రీ షబ్బీర్ షేక్, తండ్రి: కాలేష్ వారు దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి మహ్మద్ ఆలీ హక్కాని, తండ్రి: లేట్ మహ్మద్ విజారత్ ఆలీ హక్కాని, నివాసం: బండ్లగూడ (జాగీర్), గండిపేట, రంగారెడ్డి, తెలంగాణ, రిజిస్టర్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ కుదుర్చుకోవాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు పైన తెలిపిన ఆమ్మకం లావాదేవీకి సంబంధించి ఏవేని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ప్రయోజనం, వివాదాలు ఉన్నచో, ఆతను/ఆమె/వారు ఈ ప్రకటన తేదీ నుండి (15) రోజులలోగా ఆతని/ఆమె/వారి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ప్రయోజనం, వివాదాల వివరాలను గురించిన డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారును సంప్రదించవలెను. సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ప్రయోజనం, వివాదాలు లేవని భావించి నా క్లయింట్ పైన తెలిపిన యజమానులతో సదరు అమ్మకం లావాదేవీలో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎలాంటి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ప్రయోజనం, వివాదాలు అనుమతించబడవు మరియు చెల్లనివిగా పరిగణించబడును.

షెడ్యూల్ ఆస్తి

పుల్లమామిడి (గ్రా), కందుకూర్ (మం), రంగారెడ్డి జిల్లా పద్దగల సర్వే నెం. 84/1A/1లో విస్తీర్ణం ఎక. 10.0000 గుంటల వ్యవసాయ భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 84/1A/1 మరియు బండ్లబాట, దక్షిణం: సర్వే నెం. 84/1 భాగం, తూర్పు: సర్వే నెం. 84/1 భాగం, పడమర: సర్వే నెం. 84/1 భాగం.

G. ఉమామహేశ్వర రెడ్డి, అడ్వకేట్
ఫ్లాట్ నెం. 15016, బ్లాక్-1, వింగ్-A,
జనప్రియ యుటోపియా అపార్ట్‌మెంట్స్, రాజేంద్ర నగర్,
హైదర్‌గూడ, అత్తాపూర్, రంగారెడ్డి-500 048,
మొబైల్ నెం: 9966519274, 7702181291.

DOCUMENT MISSING

Notice is hereby given that my client Chelamalla Nikil Kumar Reddy, S/o. Chelamalla Narsimha Reddy, R/o. H.No. 11-13-1060/5, Road No. 9, Vasavi Colony, L.B.Nagar, Saroornagar, Ranga Reddy District-500 035 informed that Sale Deed Document No. 3476 of 2003 Registered before the Office of Sub-Registrar Banjara Hills has been misplaced and not traceable yet. If anybody made any transaction basing on the above said Document and those transactions are null and void. If anybody found the said Document and the same may be delivered to the below mention address and they will be rewarded suitably.

Sd/- P.SRINIVAS, Advocate
Plot No. 180,
VN Colony, Moulaali,
Hyderabad, **9948086465.**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

కందుకూరు, అక్టోబర్ 29: రెవెన్యూ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. కందుకూరు తాసీల్దార్ గోపాల్‌తో పాటు కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని సరూర్‌నగర్, బాలాపూర్, మహేశ్వరం, కందుకూరు, కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడటం తన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండలాల తాసీల్దార్లు ఉన్నారు.

మీర్‌పేట కమిషనర్‌కు కార్పొరేటర్ల సన్మానం

బడంగ్‌పేట, అక్టోబర్ 29: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్తగా బాధ్యతలు తీసుకున్న కమిషనర్ జ్ఞానేశ్వర్‌ను కార్పొరేటర్ గజ్జల రాంచందర్, పోరెట్టి భాస్కర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటానని కమిషనర్ వివరించారు. దశలవారీగా సమస్యలను పరిష్కరించడానికి తన వంతు బాధ్యతను నెరవేర్చుతానన్నారు.

పేదల ఆర్యోగ పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

సైదాబాద్, అక్టోబర్ 29: పేదలు తమ ఆరోగ్య పరిరక్షణకు ఆయుష్మాన్ ఆరోగ్య పథకం ద్వారా పరిష్కరించుకోవాలని డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రత్యక్ష సమావేశ కార్యక్రమాన్ని సైదాబాద్ డివిజన్ పరిధిలోని జాకీరు హుస్సేన్ కాలనీ, క్రాంతి నగర్ కాలనీల్లోని బస్తీ దవాఖానల్లో స్థానికులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతినగర్, జాకీరు హుస్సేన్ బస్తీ దవాఖనాల వైద్యులు డాక్టర్ మేఘన, డాక్టర్ రవికాంత్, ఆశా వర్కర్లు అరుణ, సుమలత, సంధ్య, పుష్ప, నర్సు సునీత, కాంపౌండర్ శ్రీను, స్థానిక యువ నాయకులు కావేటి పృథ్వికృష్ణ, భాను ప్రసాద్, జగన్నాథం, పాండు రంగం, బస్తీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థలాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బండ్లగూడ పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిరక్షించండి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 29: రెవెన్యూ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన అన్యాక్రాంతం అవుతున్న బండ్లగూడ సర్వేనం. 36/6లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ మంగళవారం బండ్లగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాల భూమి ప్రస్తుతం వివాదంలో ఉందని.. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్థలాన్ని పరిరక్షించాలని పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ పాఠశాల భూమి విషయంలో గతంలో కొందరు వ్యక్తులు కోర్టుకు వెళ్లగా.. కోర్టు ఆదేశాల మేరకు గతంలో నాటి తాసీల్దార్ సర్వే చేపట్టి పాఠశాలను ప్రభుత్వ భూమి సర్వేనం. 36/6లోనే నిర్మించారని కోర్టుకు నివేదిక అందజేశారన్నారు. సదరు వ్యక్తులు కోర్టుకు వెళ్లి స్టేటస్‌కో తీసుకురావడంతో పాఠశాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని తెలిపారు. జిల్లా కోర్టులో కేసు నడస్తుండగా సదరు వ్యక్తులు పాఠశాల స్థలం విషయంలో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని జేసీబీ సహాయంతో ఈనెల 21న పాఠశాల ప్రహరీగోడతో పాటు పాఠశాల భవనాన్ని కూల్చివేశారన్నారు. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు సరిగ్గా స్పందించకపోవడం వలనే ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఏర్పడిందన్నారు. కోర్టు తీర్పుపై ఇప్పటి వరకు రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు అప్పీలుకు వెళ్లక పోవడం అనేక అనుమానాలను కలిగిస్తుందని ఆరోపించారు. పాఠశాల స్థలాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల స్థలం విషయంపై రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహదేవ్‌గౌడ్, పంగ గౌతమ్, గడ్డం రామారావు గౌడ్, భవానీశంకర్, శ్రీనివాసచారి, నాయకులు అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు

కందుకూరు, అక్టోబర్ 29: రంగారెడ్డి పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని పులిమామిడి పంచాయతీ కార్యదర్శి పానుగంటి రాజు గౌడ్ ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. అదే విధంగా జిల్లా కార్యవర్గాని ప్రకటించారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రాజు గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా రాఘవేందర్, ఉపాధ్యక్షులుగా రాంబాబు, నర్సింహ, పురుషోత్తం రెడ్డి, శేఖర్, కార్యదర్శులగా ఇందిర, శ్రీనివాస్, లింగం, కోశాధికారిగా శ్రీధర్, ఈసీ మెంబర్‌గా వెంకటయ్య, జంగయ్య, శోభ, వెంకట్‌రెడ్డి, శరత్ ఎంపికైనట్లు లక్ష్మణ్ ప్రకటించారు.

రాజకీయాలకతీతంగా కాలనీల్లో అభివృద్ధి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 29: పార్టీలు, రాజకీయాలకతీతంగా కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. ఆగమయ్యకాలనీలో రూ.19లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. కాలనీవాసులు జనార్దన్‌రెడ్డి, ఆంజనేయులు, ముఖరం, శ్రీరాములు, బాలరాజుగౌడ్, వెంకటాచారి, కృష్ణారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రతి పోలింగ్ బూత్‌లో వంద మందికి సభ్యత్వం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 29: డివిజన్ వారిగా ప్రతి పోలింగ్ బూత్‌కు వంద మందికి బీజేపీ సభ్యత్వం అందజేసే విధంగా నాయకులు కృషి చేయాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి గంగారెడ్డి సూచించారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్, చంద్రపురికాలనీలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా యావత్ దేశ ప్రజల నుంచి వికసిత్ భారత్‌కు విశేష మద్దతు లభిస్తుందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావడంతో పాటు మద్దతు తెలపాలని కోరారు. ఎల్బీనగర్‌లో అసెంబ్లీలో 60 శాతం పూర్తయ్యిందని మరో 40 శాతం సభ్యత్వ నమోదును ఈనెల 31లోపు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త రవీందర్ గౌడ్, కళ్లెం రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, రంగా నర్సింహగుప్తా, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, చింతల అరుణ, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, పవన్‌కుమార్, నాయకులు నాంపల్లి రామేశ్వర్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలి

కందుకూరు, అక్టోబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. దెబ్బడగూడ గ్రామంలో సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ జిట్టె రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కల్లెం సుధాకర్‌రెడ్డి, సురుసాని భూమిరెడ్డి, ద్యారంగుల శ్రీరాములు, ఎల్మటి అశోక్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహ, జంగయ్య, భిక్షపతి, బడుక శ్రీనివాస్, కల్లెం సందీప్‌రెడ్డి, రామకృష్ణ, నీలం భిక్షపతి, ఆనంద్, గణేశ్, అనిల్, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 29: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను వచ్చే నెల 7 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈ, ఎంటెక్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈ, ఎంటెక్ మూడో సెమిస్టర్ రెగ్యులర్, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11లోగా సబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. ఎంఈడీ రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11లోగా, రూ.200 అపరాధ రుసుముతో 12లోగా చెల్లించవచ్చని చెప్పారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఐడీ, ఎల్‌డీ, హెచ్‌ఐ, ఏఎస్‌డీ) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 14లోగా, రూ.200 అపరాధ రుసుముతో 16లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఏఎంఎస్ కళాశాల) పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి వచ్చే నెల 8లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

సైదాబాద్, అక్టోబర్ 29: ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు మంగళవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్-ఆయుష్) ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయూష్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీ.పీ. ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా ధన్వంతరి మహారాజ్‌కు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 9వ ఆయుర్వేద దినోత్సవం థీమ్ ప్రపంచ ఆరోగ్యంలో నూతన ఆయుర్వేద ఆవిష్కరణలపై అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. 20 మెడికల్ క్యాంపులను నిర్వహించి ఆయుర్వేద గొప్పతనం గురించి పాఠశాల విద్యార్థులకు వివరించామన్నారు. ఆయుర్వేద వైద్య చికిత్సద్వారా నొప్పి లేకుండా అనేక రుగ్మతలను నయం చేసే విధానాలను ఉన్నాయని, ప్రజల్లో ఆయుర్వేదంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన వివిధ వ్యాధుల, వాటి నివారణ, చికిత్స విధానాలు ఉన్నాయని, ఆయుర్వేద వైద్యంతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, గృహ వైద్యం, ఔషధ మొక్కలతో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఆయర్వేద వైద్యంపై ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉండటంతో నేటికీ అనేకమంది ఆయుర్వేద వైద్యాన్ని ఉపయోగిస్తున్నారని వివరించారు. అనంతరం ఆయుర్వేదానికి సంబంధించిన మూలికల ఉపయోగాలతో కూడిన ఎగ్జిబిషన్, ఔషధ మొక్కల ప్రదర్శన ఏర్పాటు చేసి ఆయుర్వేద ఔషధ మొక్కలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. రెవెన్యూ బోర్డు కాలనీ కాలనీవాసులు, సీనియర్ సిటిజన్లు, వివిధ కాలేజీలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయూష్ కార్యాలయంలో ధన్వంతరి జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న ఆయుష్ అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ తదితరులు

కాలనీవాసులకు ఔషధ మొక్కలను అందజేస్తున్న ఆయుష్ అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ తదితరులు

దోసపాటి రాముకు యంగ్ ఇండియన్ సేవా పురస్కార్

తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ చేతులమీదుగా యంగ్ ఇండియన్ సేవా పురస్కార్-2024 అవార్డును అందుకుంటున్న సామాజిక కార్యకర్త దోసపాటి రాము

మన్సూరాబాద్, సెప్టెంబర్ 29: ఎల్బీనగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త దోసపాటి రాముకు యంగ్ ఇండియన్ సేవా పురస్కార్-2024 లభించింది. ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ చేతులమీదుగా యంగ్ ఇండియన్ సేవా పురస్కార్-2024 పురస్కారాన్ని దోసపాటి రాము అందుకున్నారు. నాగోల్, రాక్‌హిల్స్‌కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోసపాటి రాము వివరాలు వెల్లడించారు. కరోనా సమయంలో రైస్ ఏటీఎంను స్థాపించి నిరు పేదలకు సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును తనకు ఇచ్చారని తెలిపారు.

నాదర్‌గుల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బడంగ్‌పేట, అక్టోబర్ 29: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997 -1998 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. చాలా కాలం తర్వాత విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పాఠశాలలో చిన్న నాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఎవరు ఏ హోదాలో ఉన్నరో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపాకులు భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అరుణ, లలిత, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి

ఆర్కేపురం, అక్టోబర్ 29: ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలం చెరువు కుంటను కొంత మంది ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, అధికారులు సదరు స్థలాన్ని కాపాడలని సీపీఐ సరూర్‌నగర్ మండల సమితి కార్యదర్శి బాతరాజు నరసింహ కోరారు. ఈ మేరకు మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ అధికారిణి వాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంతమంది తప్పుడు పత్రాలను సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏండ్ల నుంచి ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న కుంటను రక్షించి స్థానికులకు ఉపయోగపడే విధంగా పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములుగౌడ్, బస్తీవాసులు ఫజిల్, రవి, నరేశ్, శ్రీకాంత్, వాసు, నరేశ్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

త్రిప్ట్, నూలు సబ్సిడీ పథకాలను కొనసాగించాలి

చేనేత రాష్ట్ర కమిటీ సమావేశ